నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com

ప్రజలకు సేవలు అందించే ప్రాధాన్యత ప్రభుత్వ పథకాలే

• జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజలకు సేవలు అందించే ప్రాధాన్యత గల ప్రభుత్వ పథకాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ ఎన్నికల అనంతరం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు, విద్య, వైద్య, ఆరోగ్యం, హరితహారంలపెండింగ్ లో ఉన్న ఫైళ్ల పరిష్కారం తదితర ప్రజలకు సేవలందించే కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి సారించాలని కోరారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మిన ధాన్యం,అలాగే ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం, ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యం తదితర వివరాలను సమర్పించాలని వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.అంతేకాక రేపు సాయంత్రం లోగా 80 శాతం ట్రక్ షీట్ జనరేషన్ చేసి పంపించాలని చెప్పారు.ఈ -ఆఫీస్ లో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయాలని అన్నారు జిల్లాలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆయన జిల్లా అధికారులను, సిబ్బందిని అభినందించారు. రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎస్. మోహన్ రావు ,స్థానిక సంస్థల ఇన్చార్జినల్ అదనపు కలెక్టర్ ,డి ఆర్ డి ఓ యాదయ్య ,డిఆర్ఓ కే వి వి రవికుమార్, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

• జిహెచ్ఎం సమ్మద్



నవతెలంగాణ- హన్వాడ

విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఇబ్రహీంబాద్ గ్రామంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన విద్యార్థులకు బోధన ఉపకరణాల ద్వారా నేర్పించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు.ఎప్పటికప్పుడు నూతన విద్యా విషయం పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రిష్ణనాయక్ ,యాదయ్య, కురుమయ్య, లక్ష్మయ్య , రవీందర్ ,ప్రియాంక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటే టోర్నీలో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

• బంగారు పతకం సాధించిన అర్ష్ జమీల్
• భూపాల్లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ పోటీలకు ఎంపిక కాంస్య పతకం సాధించిన ఉజేఫ్ షరీఫ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఐఎస్ఎల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 4న నిర్వహించిన ఇంటర్ కళాశాల కరాటే టోర్నమెంట్ లో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ టోర్నమెంట్ లో క్లబ్ విద్యార్థి మహ్మద్ అర్ష్ జమీల్ బంగారు పతకం సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రం భూపాల్లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ యూనివర్సిటీ కరాటే టోర్నమెంట్ కు ఎంపికైనట్లు తెలిపారు. అదే విధంగా క్లబ్ కు చెందిన మరో విద్యార్థి ఉజేఫ్ షరీఫ్ కుమితే విభాగంలో మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించినట్లు విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, ఐఎస్ఎల్ కళాశాల స్పోర్ట్స్ డైరెక్టర్ అలీలు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ, క్లబ్ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కృషిచేసిన పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ పెద్ద విజయ్ కుమారును ఏఐఎస్ఎఫ్ నాయకులు శాలువాతో సత్కరించి సన్మానించారు. మంగళవారం ఎన్ పి వెంకటేష్ స్వగృహంలో వారికి ఈ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులు రాము జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు తీవ్రంగా అన్యాయం చేసిందని ప్రభుత్వాన్ని ఓడించేందుకు బీసీ ముదిరాజు నాయకులుగా ఎంతో కృషి చేసినారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను బీసీ-డి నుండి ఏలోకి మార్చాలని కోరారు.



ఈ బైకు ఎవరిది..?

•15 రోజుల నుండి ప్రభుత్వ కార్యాలయం ముందు ఉన్న వైనం

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం ముందు గత 15 రోజుల నుండి బైకు రాత్రింబగులు ఇక్కడే ఉన్నట్లు స్థానికులు తెలిపారు. బైక్ నెంబర్ ఏపీ 28 ఏవి 7427 గల బైకు కోసం మండల సిబ్బంది పోలీసులకు సమాచారం. ఇచ్చినప్పటికీ ఎన్నికల సమయం ఉందందున పట్టించుకోకపోవడంతో పలువురికి మంగళ వారం సమా చారం అంది ంచినట్లు మండల అభివృద్ధి అధికారి కార్యాల యంలో పనిచేసే అటెండర్ నరసిం హులు సమా చారం ఇచ్చారు.




నల్లమలవాసి తెలంగాణ సీఎం

• 7న ప్రమాణ స్వీకారం
• జర్నలిస్టుగా వాల్ పెయింటర్ గా జీవితం మొదలుపెట్టి
• జడ్పీటీసీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి దాకా
• యెనుముల రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రాంతానికి చెందిన నల్లమల వాసుకి అరుదైన గౌరవం లభించింది. తెలంగాణ రాష్ట్ర మూడవ సారి ముఖ్యమంత్రిగా గురువారం యెనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. జర్నలిస్టుగా వాల్ పెయింటర్ గా జీవితాన్ని ప్రారంభించిన యెనుముల రేవంత్ రెడ్డి అంచలంచెలుగా ఎదిగారు. అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవి పొందడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యెనుముల రేవంత్ రెడ్డి అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి చెందినవాడు. మొదట మిడ్జిల్ మండల జడ్పీటీసీగా స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ గా అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో గెలిచారు. అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సూచన మేరకు టీడీపీలో చేరారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. మరోసారి 2018లో పోటీ చేసి ఓడిపోవడంతో వెనువెంటనే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత పీసీసీ అధ్యక్షులుగా నియామకం అయ్యారు. 2023లో జరిగిన ఎన్నికల్లో కొడంగల్ నుండి గెలిచిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి వైపే అధిష్ఠాన మొగ్గు చూపింది. రాహుల్‌గాంధీ సూచనతో ఏఐసీసీ ఆమోదం తెలిపింది. ఏఐసీసీ ముఖ్య నాయకులు వేణుగోపాల్ మంగళవారం సాయంత్రం అధికారికంగా రేవంత్?రెడ్డి పేరు ప్రకటించారు. అనేక దఫాలుగా జరిగిన చర్చల అనంతరం సీఎంను ఖరారు చేశారు. ఈ నెల 7వ తేదీన ప్రమాణ



స్వీకార కార్యక్రమం ఉంటుంది. సీఎం ఎంపిక అంశంలో ఆదివారం నుంచి ఉత్కంఠ కొనసాగింది. మొదటి నుంచి కాంగ్రెస్? హైకమాండ్? రేవంత్ సీఎం అయితేనే బాగుంటుందన్న ఆలోచనతో ఉండింది. పార్టీలోని సీనియర్? నాయకులైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి, భట్టి విక్రమార్క పదవిని ఆశించడంతో ఆలస్యమైంది.సోమవారం ఓ ప్రవేట్ హెూటల్?లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో డీకే శివకుమార్?, మాణిక్‌రావ్, ఠాక్రే తదితరుల సమావేశమైన సంగతి తెలిసిందే. వారంతా కూడా రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా సూచించారు. తర్వాత జరిగిన పరిణామాలతో డీకే ఢిల్లీకి వెళ్లి సమస్యను వారి అధిష్ఠానం కోర్టులో వేశారు. దీంతో జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్కను వేర్వేరుగా ఢిల్లీకి పిలిపించుకుని వారిని సముదాయించారు. వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ పటిష్ఠతకు, ఏర్పడే ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు.అలాగే డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్కను ఎంపిక చేశారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖను అప్పగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళుతాం

• రాష్ట్ర రియల్ ఎస్టేట్స్ ఏజెంట్ల సంక్షేమం సంఘం ప్రతినిధులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జీపీ లేఅవుట్లకు సంబంధించి రియల్ ఎస్టేట్స్ ఏజెంట్ల సమస్యలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని రాష్ట్ర రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షుడు పులిజాల రవికిరణ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం రియల్ ఎస్టేట్ ఏజంట్ల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సంక్షేమ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల రియల్ ఎస్టేట్ మార్కెట్ నష్టాల్లో కూరుకు పోయిందన్నారు. దీంతో లక్షలాది మంది రియల్ ఎస్టేట్ ఏజెంట్లు చాలా ఇబ్బందులు పడినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణలో రియల్ ఎస్టేట్ కు మళ్లీ పూర్వ వైభవం వస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి యేన్నం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహాదేవప్ప, వైఎస్సార్ తెలంగాణపార్టీ జిల్లా నాయకుడు హైదర్అలీ, సభ్యులు భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సయ్యద్ ఇమ్రాన్, రిజ్వాన్, జహంగీర్, సుబాన్, 'సురేష్, శేఖర్, రామకృష్ణ, దామోదర్, రాజేష్, శ్రీధర్, మధు, సంతోష్ కుమార్, పీటర్, అరుణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి ఓటమి జూపల్లి గెలుపు

• ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ప్రభావం
• శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి ఓటమి
• మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు
• వ్యక్తిగత వైఖరి వల్లే ఓడిపోయారంటున్న ఓటర్లు


శాసనసభ ఎన్నికలలో తాజా మంత్రులు విసురు నోళ్ళ శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలు ఓడిపోయారు.2018లో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓడిపోయిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈసారి జరిగిన ఎన్నికల్లో గెలిచారు. ప్రజల ఆగ్రహానికి పాలకుల అహంకారానికి పరాకాష్టగా ఎన్నికల ఫలితాలు వచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. నిరంతరం ప్రజల కోసమే పని చేస్తున్నామని చెబుతున్న మంత్రులు ఎమ్మెల్యేలు ఘోరంగా ఓడిపోవడం వారి వైఫల్యాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.



విజేత :మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఆయన కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా ఉండి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. గజిటెడ్ ఉద్యోగులసంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యోగస్తులు అందరిని ఏక తాటిపై నడిపించారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 లో జరిగిన తొలి ఎన్నికలలో ఆయన విజయం సాధించారు. 2018లో జరిగిన ఎన్నికల్లోను ఆయన విజయదుందుభి మోగించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోనే కాక నియోజకవర్గానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని ప్రచారం చేసుకున్నారు. ముఖ్యంగా కేసీఆర్‌పార్క్, మినీ ట్యాంక్ బండ్ ,ఐటీ పార్క్, మెడికల్ కళాశాల,రెండు పడకల గదుల నిర్మాణం, వంటి అనేక కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినా వీరి పట్ల ప్రజలకు మంచి అభిప్రాయం లేదు. ఎమ్మెల్యే తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని విమర్శలున్నాయి. తప్పుడు అఫిడవిట్లు సమర్పించి ఎన్నికల్లో గెలిచారనీ కొందరు కోర్టుకు వెళ్లారు. రెండుసార్లు గెలిచిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై ప్రజలలో వ్యతిరేకత పెరిగింది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయారు. 2,52,355 మంది ఓటర్లు పోలింగ్ జరిగింది. కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన యెన్నం శ్రీనివాసరెడ్డికి 87,227 ఓట్లు రాగా శ్రీనివాస్ గౌడ్ కు 68,489 ఓట్లు వచ్చాయి. బీజేపీ నుండి బరిలో నిలిచిన మిథున్ రెడ్డికి 19,919 ఓట్లు పోలయ్యాయి. శ్రీనివాస్ గౌడ్ కంటే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి సుమారు 20 వేల ఓట్లు అధికంగా వచ్చాయి.మరో మంత్రి నిరంజన్ రెడ్డి సైతం ఘోరంగా ఓడి పోయారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరంజన్ రెడ్డి కేసిఆర్‌కు అత్యంత సన్ని హితులు. అందుకే వ్యవసాయ శాఖ మంత్రిగా ఇచ్చి గౌరవి ంచారు. నీళ్ల నిరంజన్ రెడ్డి అని పేరు ఉన్నప్పటికీ వనపర్తి ప్రజలు ఛీ కొట్టారు. 2014లో ఓడిపోయిన నిరంజన్ రెడ్డి నీ వెంటనే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నియమించారు.ఆ తర్వాత 2018 లో వనపర్తి లో గెలిచారు. 2023 లో జరిగిన కాంగ్రెస్ నుండి పోటీ చేసిన తుడి మెగా రెడ్డికి 107115 ఓట్లు వచ్చాయి. మంత్రి నిరంజన్ రెడ్డి కి.81795 ఓట్లు సంపాదించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మెఘా రెడ్డి చేతిలో నిరంజన్ రెడ్డి 25వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. అతనికి పోటీగా టిఆర్ఎస్ నుండి బరిలో నిలిచిన బీరం హర్షవర్ధన్ రెడ్డి ఓడిపోయారు. జూపల్లి కృష్ణారావుకు 93609 ఓట్లు రాగా బీరం హర్షవర్ధన్ రెడ్డికి 63678 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన అల్లేని సుధాకర్ రావు కు 20389 ఓట్లు వచ్చాయి. మరో స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క శిరీష కు 5754 ఓట్లు పోలయ్యాయి. తెలంగాణలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీయ పరిస్థితులు ఇంత భిన్నంగా మరి ఎప్పుడు లేవు. బాగా అభివృద్ధి చేసినామని చెబుతున్నప్పటికీ అనేకమంది ఎమ్మెల్యేలు ఓటమిపాలయ్యారు.





ఓటమి: బీఆర్ఎస్
శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్ రెడ్డి

అభివృద్ధి చేశాం... ఓటమి పాలైయ్యాం

• ప్రజల తీర్పు తెలుసుకున్నాం.
• తెలంగాణలో నిరుద్యోగులకు కొలువులు రానందేకే ..
• ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్లు.
• ప్రతి గ్రామంలో శ్మశాన వాటిక

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలం పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో కేవలం ఊరికి కిలోమీటర్ దూరంలో రైతు వేదిక భవనాలను నిర్మించారు ఉడిత్యాల. పెద్ద రేవెల్లి,.చిన్న రేవెల్లి,మోతిఘనాపూర్, కేతిరెడ్డిపల్లి.పెద్దయ్య పల్లి గ్రామాలలో నిర్మించారు. రైతులు సభలు సమావేశాలు వ్యవసాయ శాఖ



అధికారులతో సూచనలు తెలుసుకోవడానికి రెండు గ్రామాలకు ఒక దగ్గర రైతు వేదిక భవనాలను నిర్మించారు. రైతులు ఒకసారి కూడా రైతు సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోకపోవడంతో బాలానగర్ మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో రైతు వేదిక భవనంలో ఫ్యాన్లు. కుర్చీలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీరు అందించిన ఘనత కేసీఆర్‌ది. మహిళలు గతంలో తాగునీటి కోసం వ్యవసాయ బోర్ల వద్ద కిలోమీటర్ల దూరం సైకిల్ ఆటో రిక్షాల పైన తాగునీరు తెచ్చుకొని తాగేవారు కేసీఆర్ మహిళల కష్టాలు తెలుసుకొని ప్రతి గ్రామంలో జనాభా ప్రాతిపదిక పైన తండాలలో మిషన్ భగీరథ రక్షిత మంచినీటి సరఫరా పథకాలను నిర్మించి ఇంటింటికి అందించారు. ప్రస్తుతం మిషన్ భగీరథ లీల ద్వారానే ప్రజలు నీతాగునీటిని వాడుకుంటున్నారు.

ప్రతి గ్రామంలో శ్మశాన వాటిక

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటైనర్ నుండి భూముల ధరలు పెరగడంతో శవాలను పూడ్చి పెట్టడానికి భూములు లేకపోవడంతో ప్రభుత్వం ప్రతి గ్రామంలో శ్మశానవాటికలను నిర్మించారు ఈ శ్మశాన వాటికలు కొన్ని సంవత్సరాల తర్వాత అవసరాలకు రావచ్చు. ప్రస్తుతం శవాలను తాత ముత్తాతల బొందల గడ్డలో ప్రస్తుతం పూచి పెట్టుకుంటున్నారు శ్మశానవాటికల్లో ఏ ఒక్కరిని దహన సంస్కారం చేయలేదు.





తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నాయకులు తెలంగాణలో నిరుద్యోగులకు కొలువులు వస్తాయని తెలంగాణ నినాదంతో తెలంగాణను సాధించుకున్న ఉద్యమకారులు ఎందరో ఉన్నారు. తెలంగాణలో నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. విధితమే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు భూగర్భం భూగర్భ జలాలు పెంచేందుకు చెరువు కట్టల మరమ్మతులు వండ్రుమట్టి తొలగించడం లాంటి పలు కార్యక్రమాలు చేపట్టడంతో ప్రస్తుతం చెరువులలో కుంటలలో చెక్ డ్యాములలో నీరు పుష్కలంగా ఉంది. భూగర్భ జల నీటిమట్టం పెరిగి బోరుబావులలో నీటిమట్టం పెరగడంతో రైతులు వరి ధాన్యాన్ని ఎక్కువగా రైతులు పండిస్తున్నారు.



ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్లు

జనాభా పెరుగుతున్న కొద్దీ తెలంగాణ ప్రభుత్వం మండల కేంద్రం నుంచి గిరిజన తండాలకు బీటి రోడ్లను ఏర్పాటు చేశారు. అవసరం ఉన్నచోట ప్రతి వాడలో సీసీ రోడ్లను అండర్ డ్రైనేజీ పనులను ఏర్పాటు చేశారు.గత 50 సంవత్సరాల కిందట నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు సిద్ధంగా ఉన్నందున ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి 22 లక్షల రూపాయలు కేటాయించి ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారం కొత్త గ్రామపంచాయతీలను నిర్మించుకోవటానికి నిధులు మంజూరు చేశారు. కొన్ని గ్రామాలల్లో కొత్త గ్రామపంచాయతీలను నిర్మించారు నిధులు లేక వదిలేశారు. కొన్ని గ్రామపంచాయతీలు ప్రారంభోత్సవాలకు చేసుకున్నారు.



శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి : కాంగ్రెస్

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తల్ నియోజకవర్గం శ్రీహరి గెలుపొందినందున మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. వాకిటి శ్రీహరి గత 30 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి నియోజకవర్గ కేంద్రంలో సర్పంచ్ నుండి జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ వరకు అనేక ప్రజాప్రతినిధిగా వ్యవహరించారు. కావున కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతున్నారు, బీసీ వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసి రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



పెబ్బేరు : పెబ్బేరు పట్టణలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన గడ్డమీది బాలకృష్ణ, గడ్డమీద చిన్నమ్మ కుమారుని వివాహానికి ఆర్థిక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు మేఘున పెళ్లి కానుక కింద రూ.5000 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు గంధం రాజశేఖర్, టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రాముడు, వినయ్, పాండు, అశోక్, ఏ రాజు, బి. రాజు, డి. రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి

- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

మొగిలి గంగాధర్ గౌడ్



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలం మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు గెలుపొందిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , నారాయణపేట జిల్లా అధ్యక్షులు వారి ఆశీస్సులతో ఆత్మకూరు మండల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్, కృష్ణ నది మీద బ్రిడ్జి, ఆత్మకూరు చెరువు ట్యాంక్ బండ్, గ్రామ గ్రామాన రోడ్లు అభివృద్ధి,గురుకుల పాఠశాల, మినీ బస్ డిపో ,పలు అభివృద్ధి కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి, కృషి చేసిన కార్యకర్తలకు, శుభాభివందనాలు తెలిపారు.

పూజారులకు ఘన సన్మానం



పెబ్బేరు : ధూప దీప నైవేద్య అర్చక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండలంలోని బ్రిడ్జి రంగాపూర్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి పూజలు చేశారు. జిల్లాలోని వివిధ ఆలయాల్లో పనిచేసే పూజారులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన వన భోజనాల్లో పూజారుల కుటుంబాలు ప్రజలు పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు తోపాటు జిల్లాలోని పలు ఆలయాలకు చెందిన పూజారులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడకండి ఎల్లప్పుడూ అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి



నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు అధైర్య పడకుండా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం దేవరకద్రలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు రెండు సార్లు అండగా నిలిచి నియోజకవర్గానికి తమను ఎమ్మెల్యేగా గెలిపించారని , అందరి అభిమానంతో అభివృద్ధికి బాటలు వేశానన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సంక్షేమ పథకాలు అమలు పరచానన్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరికి అండగా ఉంటూ ప్రజా క్షేత్రానికి సమన్యాయం చేరేందుకు ప్రతిపక్షంగా అండగా నిలుస్తానన్నారు.ప్రస్తుత కాలంలో ప్రజలు మార్పును కోరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీఎంఆర్ ని గెలిపించారని వెల్లడించారు. మొదటి సారి గెలుపొందిన మధుసూదన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ అధికార పక్షానికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తి పీజీ సెంటర్లో స్పాట్ అడ్మిషన్స్

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని యూనివర్సిటీ పీజీ సెంటర్ లో ఎంఏ ఇంగ్లీష్, ఎంఎస్ సి బోటనీ, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఫిజిక్స్, జువాలజీ కోర్సులలో మిగిలిపోయిన సీట్ల కొరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సీట్ల భర్తీ కొరకు అర్హత పరీక్ష క్వాలిఫై కానటువంటి వారు అర్హత పరీక్ష రాయనటు వంటి వారు అర్హులని ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ నుంచి 8 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఒక సెట్ జిరాక్స్ కాపీ సర్టిఫికెట్స్ తీసుకొని పీజీ సెంటర్ ప్రిన్సిపల్ సంప్రదించాలని తెలిపారు. షార్ట్ టెస్ట్ చేసిన అభ్యర్థులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9182065420, 9502797197 ను సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యే మెగారెడ్డికి అభినందనలు

నవతెలంగాణ - పెబ్బేరు

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన వనపర్తి ఎమ్మెల్యే టి మేఘారెడ్డిని పెబ్బేరు మండలం కాంగ్రెస్ నాయకులు కలిశారు.మంగళవారం హైదరాబాదులో ఉన్న మెగా రెడ్డికి బొకే అందించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కిశ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్ పాత పల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు కౌన్సిలర్ ఎలా స్వామి నాయకులు సురేందర్ గౌడ్ సత్యనారాయణ షకీల్ వీరస్వామి రమేష్ రామచంద్రయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వందశాతం సాధారణ కాన్పులే చేయాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ వనపర్తి : జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులలో 100% సాధారణ కానుపులే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యులను ఆదేశించారు. మంగళవారం జిల్లా వైద్య%ఉ%ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లకు, మేనేజ్మెంట్ కు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించి వారికి సూచనలను, సలహాలను అందించినారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు 100 శాతం జరగాలని సూచించారు. సిజేరియన్ కాన్పులను చాల వరకు తగ్గించాలని, ప్రతి గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ కు యోగా శిక్షణ, మెడిటేషన్ గురించి కౌన్సెలింగ్ ఇవ్వాలి అని తెలిపారు. సహజ సిద్ధమైన ఆహారపు అలవాటుల గురించి తెలియజేయాలన్నారు. సిజనల్ పండ్లను తీసుకోవాలని అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరి బాధ్యత అని చెప్పినారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పేషంట్లను ఆత్మీయంగా పలకరించి వారిలో ఆత్మధైర్యం నింపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీనివాసులు మరియు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు డా.మోహన,డా రాఘవేంద్ర రెడ్డి, డా సిద్దార్థ మరియు మాస్ మీడియా ఆధికారి చంద్రయ్య మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మధు పాల్గొన్నారు.



విద్యార్థిని మహేశ్వరికి ఆర్థిక సాయం

పెబ్బేరు : పెబ్బేరు పట్టణలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన బీ. మహేశ్వరికి పాల మూరు కాలేజీలో బీఎస్సీ నర్సింగ్ చదవడానికి అర్హత సాధించింది. ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి దృష్టికి తీసుకుపోగా వారు మేఘున అభయ హస్తం కింద రూ.15000 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు గంధం రాజశేఖర్, టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రాముడు, వినయ్, పాండు, అశోక్, ఏ రాజు, డి. రాజు, సత్యం ఆర్కేరాముడుతదితరులు పాల్గొన్నారు.



మొక్కును తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మన్యం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట దగ్గర గల సెంట్రింగ్ వెంకటేష్ కట్టించిన టువంటి ఆంజనేయ స్వామి గుడి దగ్గర మంగళవారం వనపర్తి ఏడవ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మన్యం కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెగా రెడ్డి గెలిచిన సందర్భంగా ఆయన మొక్కుకున్నటువంటి మొక్కును వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీరల చందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు ఆధ్వర్యంలో ఆయన పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టారు ఈ కార్యక్రమంలో రాము కాంత్ కుమార్ మహేష్ కార్తీక్ రవి మన్నెంకొండ వెంకటేష్ ఏర్పుల రాములు వెంకటేష్ శివ రాఘవేంద్ర లక్ష్మీకాంత్ శివ తదితరులు పాల్గొన్నారు.



మేగారెడ్డి గెలువడంపై ప్రత్యేక పుజలు



పెబ్బేరు : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందుకు అదేవిధంగా వనపర్తి ఎమ్మెల్యేగా తూడిమేగారెడ్డి గెలుపొందినందుకు మంగళవారం పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ ఉపాధ్యక్షుడు గంధం సునీల్ కుమార్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

జూపల్లి గెలుపు పట్ల సంబురాలు

వీపనగండ్ల : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపొందడంపై, నాయకులు, కార్యకర్తలు బస్టాండ్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు, నాయకులు బస్వరాజ్ గౌడ్, తులసి తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల ప్రముత్తంగా ఉండాలి : డాక్టర్ వంశీకృష్ణ

నవ తెలంగాణ - వీపనగండ్ల

గ్రామాలలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రియాంక, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేంద్ర సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల సంబురాలు

నవతెలంగాణ- ధరూర్

గద్వాల నియోజకవర్గం పట్టణంలో . ధరూరు మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రకటన పట్ల గద్వాల పట్టణంలో బాణా సంచా కాల్పులతో సంబరాలు జరుపుకొని ప్రధాన రహదారుల వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు....



పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S Fincare small Finance bank 1) యండి.మమ్మద్ S/o అబ్దుల్ గని గారిలకు సంభందించిన కోత్తకోట మండలమునకు సంభందించిన డాక్యుమెంట్ నెంబర్ 322/2014 నాపని నిమిత్తం బ్యాంకులో పని వుండి పోవు సమయంలో మరియు మార్గ మధ్యములో నాసొంత లింకు డాక్యుమెంట్స్ పడిపోయినాయి కావున సదరు డ్యాకుమెంట్స్ ఎవరికి అయిన దోరికినచో 7 రోజులలో తెలుపగలరని మనవి.

B.GOPALREDDI,
ADVOCATE,
VALLABHNAGAR
WANAPARTHY
9490007106

ఆలయాల్లో పూజలు



మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులుగా జి. మధుసూదన్ రెడ్డి గెలు పొందిన నేపత్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అజ్జకోలులో నాయకులు, కార్యకర్తలు బిందెలతో నీటిని తీసుకువచ్చి విగ్రహాలకు జలా భిషేకాలు చేపట్టారు. అదేవిధంగా దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట శేఖర్ అధ్వర్యంలో నాయకులు ఆయా ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్,మాజీ ఎంపిపి మహదేవన్ గౌడ్,మాజీ డైరెక్టర్ నాగరాజు,నాయకులు తిరుపతి రెడ్డి, సాయిబాబ,తోకలి రవి, కొండన్నమహేందర్ నాయుడు, సిద్ద మాసన్నకార్యకర్తలు పాల్గొన్నారు.

వన భోజనాలకు బయలుదేరిన ఆర్యవైశ్యులు



ఆత్మకూరు : కార్తిక మాసం వనభోజనాల సందర్భంగా ఆత్మకు ఆవోపా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రం నుంచి ఆత్మకూరు ,అమరచింత మునిసిపల్ కేంద్రాలకు చెందిన ఆర్యవైశ్యులు, మహిళలు మూడు ఆర్టీసీ బస్సులలో మంత్రాలయం, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి, రామలింగేశ్వర స్వామి దేవాలయం గురజాల దేవాలయాలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కల్వ రాజు ,లక్ష్మీనారాయణ శెట్టి, బాలకృష్ణ ,సుధీర్ రామ్, శంకర్ లీలా ,తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాములు

వనపర్తిరూరల్ : బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనను అంతం చేసినందుకు వనపర్తి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాములు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు , నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాములు మాట్లాడారు. గత పాలనలో మంత్రులు ఎమ్మెల్యేలు కోట్ల ను కొల్లగొట్టారని అభివృద్ధి పేరుట అనేక అక్రమాలు చేశారని ఒక్కొక్క ఎమ్మెల్యే మంత్రులు వందల కోట్లను వెనకేసుకున్నారని అన్నారు. పదవి శాశ్వతం కాదు.. ప్రజలు ముఖ్యమని అన్నారు అందుకే నేడు చంద్రబాబు నాయుడు కేసీఆర్‌కు ఈ ఫలితం ద్వారా రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చినటువంటి హామీలను ప్రజలకు తొందరగా చేరవేయాలని, రైతుబంధు ,రిలీజ్ చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రూ. 2 లక్షల రుణమాఫీ గతంలో మిగిలిగపోయినటువంటి రైతు రుణమాఫీలను తొందరగా చేయాలని కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి పథకాలు నియోజకవర్గం ప్రజలందరికీ ఉపయో గపడే విధంగా అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, బాలరాజ్ , దస్తగిరి , గట్టు రాధాకృష్ణ, బండారు యాదగిరి , ఉపసర్పంచ్ విశ్వనాథం, ఆటో ప్రెసిడెంట్ కొత్తగొల్ల శంకర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL DISTRICT JUDGE AT GODAVARIKHANI
M.V.O.P.No. 14 of 2022

Between:-
Edunuri Sunitha & others ...Petitioners
//and//
Uturi Krishna Reddy & others ...Respondents

To
1. Uturi Krishna Reddy S/o Venkat Reddy age 28 years R/o Kanimetta Village of Kothakota Mandal Vanaparthi Dist.
2. Appagari Srinivas Reddy S/o Satyanarayana Reddy, Occ Business R/o H.No. 3-10,Peddamaroor village, Veepanagandla Mandal.

Whereas the above named Petitioners filed claim against the respondents claiming compensation on account of death of Edunuri Darshi Babu, the said case registered as M.V.O.P. No. 14 of 2022, notices sent to your address were returned un served and afore said case **posted on 18/12/2023** for your appearance and for filing counter if any.

Take notice and to appear before the above said court in person or through an advocate on the said date, submit your counter if any at 10-30 A.M. failing which the matter will be heard and determined in your absence as exparte.

// By the order of the court//
Through
Sd/-
Thakur Ravinder Singh
B.Sc., LL.B.,
Advocate,
Markandeya colony, Godavarikhani.
Mobile No. 9849015186.

PUBLIC NOTICE

The general public are hereby informed that **SMT BEKKAM MANASA S/O.BEKKAM SATYANARTAYANA** R/o H-No:8-107/1,PENTLAVELLI VILLAGE,KOTHLAPUR MANDAL,TELANGANA STATE, has approached M/s Shriram Finance Ltd , Attapur Branch Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right,claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to **SMT BEKKAM MANASA S/O. BEKKAM SATYANARTAYANA** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the part and parcel of open Plot No. 102 admeasuring 150 Sq.yds equivalent to 125.41 Sq.mtrs in SY NO. 163/AA &191/AA (as per doc No. 1770 of 2012) & Sy No. 163/AA3/2 &191/AA1/2 (as per ROR) of dagada (Village),chinnambavi (Mandal), Wanparthy District Telangana state, And bounded by:Boundaries of property:
NORTH : PLOT NO. 101;
SOUTH : PLOT NO. 103;
EAST : PLOT NO. 93;
WEST : 25' FT Wide Road;

For NomosVistas,
The Lawyers,Govardhan Venu,
Advocate &CEO
C-701Skyline &Sterling Residency,Basheerbagh, Hyd-29.
Mob:-9849091266

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | డిసెంబర్ 06, 2023 | www.navatelangana.com

మొక్కల పెంపకం పై దృష్టి సారించాలి



నవతెలంగాణ - తిమ్మాజీపేట

నర్సరీలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. తిమ్మాజీపేట మండల పరిధిలోని మరికల్ గ్రామంలోని నర్సరీని పరిశీలించి ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచన సలహాలు చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కొనసాగుతున్న సామాజిక తనిఖీ సిబ్బందితో మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో చేసిన పనుల వివరాలు రికార్డుల నిర్వహణ లబ్ధిదారుల ద్వారా సక్రమంగా సేకరించాలని సూచించారు.అలాగే రోడ్డుకు ఇరువైపులా నాటిన మూడు వరసల మొక్కలను పరిశీలించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని ఆవంచ గ్రామంలో విస్తరణ అధికారి సాయిరాం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ రైతు వేదికలో రైతులతో వారు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలను రైతులకు వివరించారు. ముందుగా మట్టి యొక్క ప్రముఖ్యతను వివరించారు వ్యవసాయంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నేలను ఏ విధంగా కాపాడుకోవాలని వాటి నివారణ మార్గాల ను తెలిపారు. అలాగే సేంద్రియ గురించి భూసార పరీక్ష వల్ల కలిగే లాభాలను వివరించారు ప్రతి మూడు పంటలకు ఒకసారి భూసార పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఎరువుల వాడకం పచ్చి రొట్టె ఎరువుల వినియోగం రైతులకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్ బి ఎస్ కోఆర్డినేటర్లు మెంబర్లు రైతులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టులకు ఎసరు ...?

నవతెలంగాణ- అచ్చంపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో.. అచ్చంపేట ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపొందడంతో నియోజకవర్గంలోని నామినేటెడ్ పోస్టులకు ఎసరు పడనుంది. నామినేటెడ్ పదవుల్లో ఉన్న వ్యక్తులు పార్టీ మారాలన పదవులు వదులుకోవాలని ఆలోచనలు సందిగ్ధంలో ఉన్నారు. అచ్చంపేట మార్కెట్ చైర్మన్, ఉమామహేశ్వరం దేవస్థాన చైర్మన్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్, మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్, పాలసితిలీకరణ కేంద్రం చైర్మన్ మొదలగు నామినేటెడ్ పదవులకు ఏసరు పడనుంది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గెలుపుకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులను అప్పగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

- అచ్చంపేట జెడ్పిటిసి మంత్రియా నాయక్

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించి సముచిత గౌరవాన్ని ఇవ్వాలనీ అచ్చంపేట జడ్పిటిసి సభ్యులు మంత్రియా నాయక్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ కష్టకాలంలో 20 సంవత్సరాలుగా నల్లమల్లలో కాపాడు కుంటూ ఉమ్మడి జిల్లా జెడ్పి చైర్మన్ అవకాశం ఇస్తామని అప్పటి తెరాస ప్రభుత్వం పార్టీ మారమని అడిగినా నాకు పదవులు కాదు పార్టీయే ముఖ్యమని భావించి నేడు జిల్లా అధ్యక్షునిగా నాలుగుకు నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలిపించి ఉమ్మడి జిల్లాలోనే 50వేల అత్యధిక మెజారిటీతో గెలిచిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారిని కేబినెట్ మినిస్టర్ చేసి వెనుకబడ్డ అచ్చంపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడం కోసం సహకరించవలసినదిగా రాష్ట్ర నాయకత్వాన్నీ ఆయన కోరారు.

ప్రపంచ నేల దినోత్సవం



నవతెలంగాణ - కందనూలు

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్ మండలంలోని తొమ్మిది క్లస్టర్లో గల రైతు వేదికలలో అవగాహన కార్యక్రమాలను మండల వ్యవసాయ అధికారిని నర్మదా నిర్వహించారు. అదేవిధంగా ఈ సందర్భంగా అంతర్జాతీయ నేలల సంవత్సరంగా ను ప్రకటించడం జరిగిందని తెలియజేస్తూ మానవాళి జీవించడానికి ఉన్నది భూమి(నేల) కాబట్టి మన నేలని కాపాడుకునేందుకు ముఖ్యంగా మనము పంటలలో వాడేటువంటి అధికమైన కెమికల్స్ పురుగుమందులు,ఎరువులు మరియు కాలుష్యం అదేవిధంగా ప్లాస్టిక్ వ్యర్థాలు నేలలో చేరటం వలన సహజసిద్ధమైన సారం దెబ్బతిని పంటల దిగుబడి కూడా బాగా తగ్గిపోవడం జరుగుతుందన్నారు..కావున నేలలలో వాడేటు వంటి ఎరువులు పురుగుమందుల వాడకం తగ్గించుకోవాలన్నారు. నేల యొక్క సహజ త్వాన్ని కాపాడుకుని మానవాళి జీవించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కలిపించుకోడం మన చేతిలోనే ఉన్నదనిన్నారు. నేల యొక్క సారాన్ని పెంచుకోవాల్సిందిగా గ్రామస్తులకు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా రూపురేఖలే మారుతాయి

నవ తెలంగాణ -వంగూరు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రూపురేఖలే మారుతాయని జెడ్పిటిసి కెవిన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జడ్పిటిసి నుండి అంచలంచలుగా ఎదుగుతూ ఎమ్మెల్యే పీసీసీ ఎన్నో పదవులను అనుభవించి అపారమైన అనుభవం కలిగిన వ్యక్తి కావున మన ప్రాంతం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని ఆయన సూచించారు. వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామం కావడంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన అన్నారు.

అచ్చంపేట వాసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- సంబరాలు చేసుకున్న అభిమానులు కార్యకర్తలు
- చరిత్ర సృష్టించిన రేవంత్ రెడ్డి

నవతెలంగాణ -అచ్చంపేట



ఎస్సీ నియోజకవర్గం నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం లోని వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వారు రేవంత్ రెడ్డి. కొడంగల్ ఎమ్మెల్యేగా 30 వేల మెజార్టీతో గెలిచిన రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడు తున్నారు.ఈ సందర్భంలో పట్టణంలో అభిమానులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

పనిచేయని నాగాస్త్రం

- మర్రి గెలుపు కోసం నాగం విఫలయత్నం
- కాంగ్రెస్ ఓడిస్తానని శపథం చేసిన వైనం
- ఇద్దరు జనార్ధనులు కలిసిన కాంగ్రెస్‌దే గెలుపు
- దామోదర్ రెడ్డి నెరవేరిన సుదీర్ఘ కళ



నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ అనగానే సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి గుర్తుకొస్తాడు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి చరిత్రలో నిలిచాడు. విద్యార్థి దశ నుండి ఆయన మొదలైన రాజకీయ జీవితం అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్రంలోనే నెంబర్ 2 స్థాయికి వెళ్ళాడు. ఇంతటి రాజకీయ అనుభవ కలిగిన నాగం జనార్ధన్ రెడ్డి పాచికలు మారడం లేదు. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన తీసుకున్న నిర్ణయం ఆయన రాజకీయ జీవితానికి మచ్చ తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరి కాంగ్రెసును ఓడిస్తానని చెప్పటం చేసిన నాగం జనార్ధన్ రెడ్డికి నిరాశ మిగిలింది. నాగం జనార్ధన్ రెడ్డి 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి మర్రి జనార్ధన్ రెడ్డి స్థితిలో 54,354 ఓట్ల తేడాతో ఓడిపోయారు.



1985 నుండి 2012 దాకా ఆరుసార్లు శాసనసభకు ఎన్నికై మంత్రి పదవులు సైతం చేపట్టారు.. 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికలకు సైతం ఆయన కాంగ్రెస్ తరపున టికెట్ ఆశించారు. అధిష్టానం అనేక సర్వేల కారణంగా నాగం జనార్ధన్ రెడ్డికి బదులు ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డికి కాంగ్రెస్ నుండి టికెట్ ఇచ్చారు. దీంతో నాగం జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గులాబీ కండువా కప్పుకున్నారు. ఎట్టి పరిస్థితిలోనూ కాంగ్రెస్ ను గెలువనివ్వ బోనని రాజేష్ రెడ్డి ని ఓడించి తీరుతానని శపతం చేశారు. నియోజకవర్గ మొత్తం కలియతిరిగారు. తనకు పరిచయం ఉన్న వారిని ఇదివరకు తన గెలుపు కోసం పని చేసిన క్యాడర్ను సమాయతం చేశారు. అయినా మర్రి జనార్ధన్ రెడ్డి ఓటమిపాలయ్యారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 232,172 ఓట్లు ఉన్నాయి. అందులో 1,82,562 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ రెడ్డికి 85761 మరి జనార్ధన్ రెడ్డికి 81453 ఓట్లు వచ్చాయి. 1064 బ్యాలెట్ ఓట్లు బిఆర్ఎస్ కి దక్కాయి. రాజేష్ రెడ్డికి 5372 ఓట్ల ఆదిత్యం వచ్చింది. 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాగం జనార్ధన్ రెడ్డి నాగర్ కర్నూల్ లో రెండు పర్యాయాలు గెలిచి అభివృద్ధి చేశానన్న మర్రి జనార్ధన్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయారు..




నాగం దారి ఎటువైపు....

ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాగం జనార్దన్ రెడ్డి రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇదివరకే బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలో సైతం ఉన్నారు. ఇప్పుడు ఎన్నికల ముందు టీఆర్ఎస్లో చేరిన నాగం ఆ పార్టీ ఓడిపోవడంతో రాజకీయ జీవితం పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఆయన పాచికలు పారలేదు. ఎత్తుగడలకు ప్రజలు లొంగలేదు. ఇప్పుడు ఆయన తర్వాత కుమారుడుని రాజకీయాల్లోకి తీసుకురావాలని లక్ష్యంతోనే ఆయన పావులు కలిపారు. తాజాగా ఆయన చేరిన టిఆర్ఎస్ ఓడిపోవడంతో ఇక టిఆర్ఎస్ ను వీడుతారా లేక ఆయన తీసుకునే రాజకీయ నిర్ణయం పై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కసి తీర్చుకున్న కసిరెడ్డి నారాయణరెడ్డి..

- ఒక్క దెబ్బకు మూడు పిట్టలు అవుట్
- ఇప్పటికీ అధికార పార్టీ నాయకుల ఓవర్ యాక్షన్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులపై కసి తీర్చుకున్నారు. అధికార అహంకారంతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో పాటు ఆయన అనుచరులు కసిరెడ్డి నారాయణరెడ్డిని గత కొంతకాలంగా ఇబ్బందులకు గురి చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ఆ పదవిని లెక్క చేయ కుండా కాంగ్రెస్ పార్టీలో చేరి కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఓడించి సత్తా చాటారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఒక్క మండలం ఇనహ ప్రతి మండలంలో తన సత్తా చాటారు. అధికార అహంకారంతో ఎంతో విర్రవీగిన అధికార పార్టీ నాయకులకు ప్రతి గ్రామంలో ఓటు విషయంలో ప్రతి గ్రామంలో మూడో స్థానానికి పరిమితం చేశారు. దీంతో నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కల్వకుర్తి మున్సిపాలిటీలో అధికార పార్టీ చెందిన ఓ నాయకుడు విర్రవీగి కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడికి దిగడంతో పట్టణ ప్రజలు ఆయనకు కర్రు కాల్చి వాత పెట్టారు. 22 వార్డులు ఉంటే ఏ వార్డులో వారి ప్రభావం కనిపించలేదు. ప్రతి వార్డులో మూడో స్థానానికి అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ పరిమితం కావడం చూస్తుంటే వారి పనితీరు, ఆయన వెనుక ఉన్న నాయకుల పనితీరు ఏ స్థాయిలో ఉందో చెప్పగానే తెలుస్తుంది. నిన్న మొన్నటి వరకు అధికారం చలాయించిన వారికి పట్టణంలో ఈ పరిస్థితి దాపురించడం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. స్థానిక నాయకుల వ్యవహార శైలి కారణంగానే అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు ఓట్ల శాతం తగ్గిందని సొంత పార్టీ నాయకులే బహటంగా విమర్శిస్తున్నారు.


కల్వకుర్తిలో అధికార పార్టీ అభ్యర్థికి ఘోర పరాజయం

-సొంత పార్టీ నాయకులే ఓడించారనే విమర్శలు

-అన్ని గ్రామాలలో బిజెపికి అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం లో అధికార పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు ఘోర పరాజయం ఎదురయింది. సొంత పార్టీ నాయకులు నమ్మించి మోసం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అన్ని స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థులు రెండవ స్థానంలో ఉండగా ఇక్కడ మాత్రం అధికార పార్టీ అభ్యర్థి మూడో స్థానానికి పరిమితమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి కి దాదాపు 75 వేలకు పై చిలుకు ఓట్లు రాగా జైపాల్ యాదవ్ కు కేవలం 40,000 ఓట్లు రావడం పై బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇద్దరి మధ్య దాదాపు 30 వేల ఓట్ల కు పైచిలుకు తేడా ఉండడంతో వారు తట్టుకోలేకపోతున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అధికార పార్టీకి చెందిన నాయకులు బిజెపి అభ్యర్థి ఆచారితో కుమ్మక్కై ఓట్లు బిజెపికి వేయించారని ప్రచారం కొనసాగుతుంది. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 30 వేల ఓట్లు ఉంటే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఆచారితో కుమ్మకై బిజెపికి ఓట్లు వేయించినట్లు పోలింగ్ సరళి పట్టి తెలుస్తుంది.



బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ను కల్వకుర్తిలో నమ్మించి మోసం చేశారనే అభిప్రాయం అధికార పార్టీకి చెందిన నాయకులు వ్యక్తం చేస్తున్నారు. పట్టణ చెందిన ఓ నాయకుడు కోట్లలో డబ్బులు తీసుకొని బిజెపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేసినట్లు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు బహటంగా విమర్శిస్తున్నారు.

ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు ఘన సన్మానం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం, కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం అలుపెరుగని కృషి చేసి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను ఏకం చేసి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ జూపల్లి కృష్ణారావుకు కుడి భుజంగా ఉండి, నిస్వార్ధంతో తనదైన సారలిలో ఎత్తుగడలను వేసి రాజకీయ చేతురతను చాటి మండలంలో గతంలో కన్నా అంతకు అంతా 568 ఓట్ల మెజార్టీని తెచ్చిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ను నక్కపల్లి మేకల మల్లేష్ వెన్న చర్ల గ్రామానికి చెందిన పెద్దకొత్తపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు దేవరపాగా బాలస్వామి, బాలింగాచారి, దేవరపాగా ప్రదీప్ కుమార్ గ్రామ యువకులు, మంగళవారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ తాను కోరిన వెంటనే స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపాగ ప్రదీప్ కుమార్ .దేవరపాగ రాజు..వంగూరి సింగోటి, వంగూరి రాంప్రసాద్, ముచ్చ పోతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయానికి వెన్నెముకల నిలబడ్డ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు
- కాంగ్రెస్ పార్టీ కి ప్రాణం పోసిన నాయకుడు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

కాంగ్రెస్ పార్టీ విజయానికి వెన్నెముకల నిలబడ్డ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవికి అర్హుడని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజు అన్నారు. మంగళవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ప్రాణం పోసిన నాయకుడని, అలాంటి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి గా చేయడమే సరైన న్యాయం అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులారా హుందాగా ఉండి రేవంత్ రెడ్డిని బలపరచిమీ మీ గౌరవాన్ని నిలుపుకోవాలని అన్నారు. గతంలో రాజశేఖరరెడ్డి ఏ విధంగానైతే కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసి పైకి లేపాడో ఇప్పుడు కూడా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ విజయానికి వెన్నెముకల నిలబడ్డరు నలుగురు నవ్వకుండా ఏకగ్రీవంగా అధిష్టానానికి నచ్చజెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని వారన్నారు. 9 సంవత్సరాలు కేసీఆర్ పాలనను వారి అవకతవకలను ఎండగట్టి ప్రజలలో ధీరుడు అనిపించుకున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవికి సరైన అర్హత గల నాయకుడని అన్నారు. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ నాయకుల సహదేవ్ మనోహర్ తదితరులు ఉన్నారు.



జాతీయస్థాయికి వెన్నచర్ల విద్యార్థినీ శివమణి

జిల్లా విద్యా అధికారి గోవిందరాజులు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలోని జిడిపిహెచ్ఎస్ లో చదువుతున్న విద్యార్థిని శివమణి జాతీయస్థాయి 31వ బాలల సైన్స్ పేరుకు ఎన్నికైనట్లు జిల్లా విద్యా అధికారి గోవిందరాజు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి 31 వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు 2023 బేగంపేట లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాలనుంచి 132 చిల్డ్రన్ సైన్స్ పేర్ పోటీలు నిర్వహించడం జరిగిందని వీటిలో జాతీయ స్థాయి కి కేవలం 13 ప్రాజెక్టులు ఎంపిక చేస్తార ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లానుండి పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్న చేర్ల పాఠశాల విద్యార్థిని శివమణి అనే విద్యార్థిని రూపొందించిన ఆవు బూడిద మరియు ఔషధ గుణాలు కలిగిన మొక్కల బూడిదతో ధాన్యం నిల్వ సామర్థ్యం మరియు కూర గాయల నిర్వసామర్థ్యాన్ని పెంపొందించడం అనే ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైంది. గైడ్ టీచర్ శ్రీ టి. రాజశేఖర్ రావు ఆధ్వర్యంలో చేసిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపిక అవడం చాలా గొప్ప విషయని ఆయన అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని గైడ్ టీచర్ రాజశేఖర్ ని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిని రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులను గైడ్ టీచర్ల ను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు. గతంలో కూడా ఇదే పాఠశాల నుంచి అంతర్జాతీయ సైన్స్ ఫెయిర్లో బంగారు పతకం కూడా సాధించారని గుర్తుచేశారు.



సీఎంకు శుభాకాంక్షలు : ఎమ్మెల్యే

నారాయణపేటటౌన్ : నవంబర్ 30న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తి మెజార్టీ సాధించింది. తెలంగాణ రాష్ట్రంలో నూతన ఒరి వడికన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు జరిపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయదుందబీ మోగించింది. ఈ సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ చిట్టెం పర్నికరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రిగా అధిష్టానం ఎనుముల రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాబోతున్న పీసీసీ అధ్యక్షులు ఎనుమల రేవంత్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో లోయ హెూటల్లో మర్యాదపూర్వకంగా నారాయణపేట నియోజకవర్గం ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికరెడ్డి మాట్లాడుతూ 69 జీవో జయమ్మ చెరువు ఎత్తిపోతల పథకం, జిల్లాలోని మూడు మండలాలు ఏర్పాటు ప్రజల అభిప్రాయాలను అమలు చేయాలని కాబోయే ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు .

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం



ధరూర్ : హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ గద్వాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి లు , గట్టు కృష్ణమూర్తి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మాచర్ల బీఆర్ఎస్ నాయకులు



గట్టు : గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రెండవసారి గెలిచిన సందర్భంగా మండలంలోని మాచర్ల గ్రామానికి చెందిన సర్పంచ్ సిద్దరామప్ప ఆధ్వర్యంలో మాచర్ల సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో గద్వాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోని మాచర్ల బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

చెప్పుకోవడానికే.. బీసీ వాదం



ధరూర్ : గద్వాల నియోజకవర్గంలో కొందరు మాది బీసీ వాదం.. బీసీ నినాదమే అని చెప్పుకునే చోటా నాయకులు అదే వాదాన్ని బలహీన పరిచేందుకు లోపాయికారి ఒప్పందానికి బీసీ వాదం బలైంది అనేది ఈ ప్రాంత ప్రజల వాదన. ఎక్కడ కూర్చున్నా... ఏ హెూటల్ వద్ద అయినా ఇదే చర్చ నడుస్తుంది. బీసీ లను బీసీలతోనే దెబ్బ కొట్టించడంలో గులాబీ లాబీయింగ్ అనుకున్నంత మేర సఫలం కాలేక పోయారు. కులానికి కులం చేటు... నీటికి నాచు చేటు.. అన్నట్లు కుల ఓట్ల చీలికతోనే బీసీ వాదం బలహీనపడిపోయిందనేది స్పష్టంగా కనిపిస్తుంది. గద్వాల నియోజక వర్గంలో రెడ్లంతా ఒకవైపు బీసీ సామాజిక వర్గం అంత ఒక వైపు అన్న ట్లుగా సాగిన ఈ ఎన్నికల్లో మొదటి నుంచి ఒకటే స్టాండింగ్‌పై ఉన్న బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబం మాత్రం బీసీ వాదాన్ని బలపరుస్తూ బీసీలకే మద్దతు పలుకుతూ వచ్చారు. బీసీ నాయకత్వాన్ని వాదాన్ని బలపరి చేందుకు ఒంటి చేత్తో పోరాడిన వ్యక్తుల్లో ఒకరైన చంద్రశేఖర్‌రెడ్డి అనతి కాలంలోనే బీసీ వాదాన్ని ఒక తాటిపైకి తెచ్చారు. కొందరు వెనకుండి మాట్లాడిస్తున్న నాయకుల మాటలు విని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నా.. ఎవరో చెప్పిన మాటలు విని ఆపవిశ్వాసాన్ని చంపుకుని మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేద్దాం... ఏది ఏమైన పైన ఉన్నది ప్రభుత్వం మనది. మనం మాత్రం బలహీన పడకుండా ఉండాలని ఉద్దే శంతో మన నాయకురాలు సరిత.. మన కార్యకర్తలు నాయకులు అందరికీ ధైర్యాన్ని చెబుతూ ముందుకు సాగడం సంతోషించదగ్గ విషయం.

నూటికి నూరు శాతం సాధించేలా కృషి చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి

ఊట్కూర్ : అన్ని కార్యక్రమాలు నూటికి నూరుశాతం సాధించేలా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల కార్యక్రమాలను నూటికి నూరు శాతం సాధించేలా కృషి చేయాలని ప్రసవాలు పెంచాలని డాక్టర్లకు సిబ్బంది సూచించారు. అందరూ సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని ఆదేశించారు . అనంతరం ఐడీలను క్రియేట్ చేయడానికి బయోమెట్రిక్ డివైస్లను నాలుగు ఉప కేంద్రాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డ్యూటీ డాక్టర్లు డాక్టర్ హబీబ్, డాక్టర్ భవానీ, ఎంపీహెచ్ ఓ విజయ్ కుమార్ ,పర్యవేక్షకులు మణిమాల, నర్సింలు ,ఆరోగ్య కార్యకర్తలు సుజాత, కవిత, మహేశ్వరి ,మంజుల, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి వద్ద పటిష్ట భద్రత : కలెక్టర్



జోగులాంబ గద్వాల : సాదారణ శాసనసభ ఎన్నికల లెక్కింపు సామాగ్రికి పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం గోనుపాడు సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌంటింగ్ ముగిసిన అనంతరం గద్వాల్ ,ఆలంపూర్ నియోజవర్గాలకు సంబంధించిన ఎన్నికల స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ , పీ.ఓ డైరీ , ఫారం 17–సి ,మాక్ పోల్ స్లిప్స్, వీవీ ప్యాట్ స్లిప్స్, ఈవీఎం కవర్స్, స్క్రుటినిటీ కవర్స్ , స్టాట్యూటరీ కవర్స్, నాన్ స్టాట్యూటరీ కవర్స్, టెండర్ బ్యాలెట్ పేపర్స్, ఈవీఎం బ్యాలెట్ పేపర్స్ ట్రంక్ పెట్టెలో భద్రత పరచి, స్ట్రాంగ్ రూంలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సీల్ చేయడం జరిగిందని, భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ చౌహాన్ , చీర్ల శ్రీనివాసులు ,ఆర్ డీ ఓ చంద్రకళ, ఎస్.డీసీ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ నరేందర్, సరిత రాణి , సి సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తప్పని తిప్పలు..!

- బస్సుల కోసం నిరీక్షణ..!
- అవస్థల్లో ప్రయాణికులు, విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు
- సమస్యలపై అధికారులు స్పందించాలి



ఉండవల్లి : తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామీణ ప్రజలు విద్యార్థులు బస్సుల కోసం నిరీక్షణ తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లంపూర్ చౌరస్తా సమీప గ్రామాల్లోని ప్రాంతాలు అందరికీ కేంద్ర బ్బిందంగా ఉన్న అసౌకర్యాల మధ్య అల్లంపూర్ నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులతో కాలం వెల్లదీస్తున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని పలుమార్లు ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. సాయంత్రం వేళలో కాలేజీ విద్యార్థులు దూర ప్రాంతాలతో వచ్చే ప్రయాణికులకు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపు రించింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రవాణ సౌకర్యాన్ని మెరుగు పరిచి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

ఇబ్బందుల్లో విద్యార్థులు, ప్రయాణికులు..

ఇంటర్, డిగ్రీ కాలేజీ విద్యార్థులు దాదాపు 500 మంది నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. బస్సు సమయానికి లేకపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే చదువుకునే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు వాహనాలకు అధిక చార్జీలు చెల్లించే పరిస్థితి. దీంతో పేద కుటుంబాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడు తుందని స్థానికుల పేర్కొంటున్నారు.ప్రైవేటు వాహనాల్లో అధిక చార్జీలు వసూలు చేస్తున్న అడిగేనాథుడే కరువ య్యారని పలువురు విమర్శిస్తున్నారు. దీనికితోడు ప్రైవేటు వాహ నాల్లో ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలను అధికా రులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ప్రైవేట్ వాహన దారులు ఆడిందే..ఆట పాడిందే పాటగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా విద్యార్థులకు రవా ణా సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో సౌకర్యాలు కల్పించాలి..

తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతమైన అలంపూర్ చౌరస్తాలో విద్యా, వైద్యం రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అల్లంపూర్ నియోజకవర్గంలో బస్సు సౌకర్యం లేక వైద్యం అందక విద్యాభివృద్ధి లేక చాలామంది పేద విద్యార్థులు చదువు దూరమై కూలి పనులు చేసుకొని జీవించే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అల్లంపూర్ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి హామీ ఇవ్వడంతో అల్లంపూర్ నియోజకవర్గం చల్లా నిలబెట్టిన వ్యక్తినే గెలిపించారు. నియోజవర్గంలో అనేక సమస్యలు కొట్టుమిడుతున్నాయని, ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా స్థానిక నూతన ఎమ్మెల్యే విజయుడు కృషి చేస్తాడని నియోజవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అల్లంపూర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరు తున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

- ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి



నారాయణపేట టౌన్ : మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి సూచించారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని పాత బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నిబంధన పాటించని వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ అవేర్నెస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదలు జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా వేసి జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు తోలడంతో ఎక్కువగా ప్రమా దాలకు గురై ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోవడంతో చాలా దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయిం చుకోవాలని సూచించారు. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని తెలిపారు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను , కూలీలను ఎక్కించు కో రాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు.డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు మధు, దేవేందర్, వాహన దారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సీఎంగా రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక..
- కార్యకర్తల సంబురాలు

మరికల్ : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సమావేశంలో మంగళవారం ఎంపిక చేసింది. రేవంత్ రెడ్డిని సీఎంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేయడంతో మరికల్ మండల కేంద్రంలో ఇందిరాగాంధీ చౌరస్తాలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లగుంది వీరన్న ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సూర్య మోహన్ రెడ్డి, యువకమండలి ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, జె మల్లయ్య ,హరీష్ కుమార్, అంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి హర్షం వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఆరు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రతి ఇంటికి అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 7న రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో , గొల్ల కృష్ణయ్య, రాఘవేంద్ర, పి. శ్రీనివాసులు, మహమ్మద్, కటికే కాజా, గోవర్ధన్, ఆంజనేయులు, రవి, మంగలి రాఘవేంద్ర, రామకృష్ణ, మహేష్ కుమార్, కాటప్ప, సంజీవరెడ్డి, జి రాజు, యాదయ్య బాల్ రెడ్డి, వెంకటాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వీర్ కుమార్, రామకృష్ణ, కే రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడకండి

– బీఆర్ఎస్ మరికల్ మండల యువజన అధ్యక్షులు గొల్ల రాజేష్ యాదవ్



మరికల్ : మరికల్ మండల (బీఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు అధైర్యపడోద్దని బీఆర్ఎస్ మరికల్ మండల యువజన అధ్యక్షులు గొల్ల రాజేష్ యాదవ్ అన్నారు. మొన్న వెలువడిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ఓడిపోయారాని కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని అన్నారు. అంతే కాకుండా మరికల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ఓటువేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రశ్నించేతత్వం ఉన్నవారని, కార్యకర్తలు ధైర్యంగా నిలబడాలని అన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం అని, వాటిని తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యేగా గెలిచిన చిట్టెం పర్ణికా రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అధికార పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తూ ఆదే సమయంలో ప్రభుత్వం చేసే తప్పులపై ప్రశ్నిస్తూ, ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అండగా ఉంటామని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు సేవాలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, సోషల్ మీడియా ఇంచార్జ్ గూప నర్సిములు, మండల యూత్ బీఆర్ఎస్ నాయకులు యువరాజ్ గౌడ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న.. సూర్యచంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు



మరికల్ : మండల కేంద్రంలోని పటేల్ రోడ్ కాలనీలో మురళి కూరగాయలు అమ్ముతూ జీవనం సాగించేవాడు. మంగళవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. కడు పేద కుటుంబం కావడంతో వీరికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మరికల్ పట్టణానికి చెందిన సూర్యచంద్ర ఫౌండేషన్ ద్వారా ఎస్. సూర్యమోహన్ రెడ్డి రూ. 10,000 పదివేల ఆర్థిక సహాయం మురళీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వీరన్న, గొల్ల కృష్ణయ్య , హరీష్ కుమార్ రామకృష్ణ, రాఘవేందర్, ఆంజనేయులు, జంగిడి రవి, శ్రీకాంత్ రెడ్డి, యువకమండలి ఆంజనేయులు, మొగిలయ్య, జె మల్లయ్య, కే మహేష్, మరికల్ యువక మండలి అధ్యక్షులు పి.రవికిరణ్ పటేల్ రోడ్డు యువకులు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ రైతుగా నారాయణపేట వాసి



నారాయణపేటటౌన్ : హైదరాబాద్ లోని కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వ విద్యాలయం లో కోరమండల్ గ్రూప్, లిబర్టీ ఫౌండేషన్ వారు ప్రపంచ మట్టి దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన గట్టు అనిల్‌ను ఉత్తమ రైతుగా గుర్తించి జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని, కానీ ఆహారం సంపాధించడానికి ఒకే ఒక మార్గముందని అదే వ్యవసాయం అని అన్నారు.వ్యవసాయదారులని మనం సన్మానించాలని, గౌరవించాలని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో పది మంది ఉత్తమ రైతులను ఎంపిక చేసి వారిని సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఉద్యా నవన విశ్వవిద్యాలయ వైస్ చైర్మన్ నీరజ ప్రభాకర్, ప్రసాద్,ఉద్యానవిశ్వవిద్యాలయ విద్యార్థులు, రైతులు, పాల్గొన్నారు.

టెక్ టీం ఆపరేటర్లు, స్టేషన్ రైటర్లకు శిక్షణ

నారాయణపేటటౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఐటీ కోర్ టీమ్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల టెక్ టీమ్ ఆపరేటర్లకు, స్టేషన్ రైటర్లకు జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై క్షుణ్ణంగా తెలుసుకుని, వాటిని సమర్థవంతంగా ఉపయోగి ంచడంలో వివిధ వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతికతను వాస్తవిక పరిస్థితులను అనుగుణంగా ప్రతి వర్టికల్ అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేటట్లుగా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండా లని అన్నారు. అంతేకాకుండా వివిధ స్థాయిలలో సాంకేతిక సమస్యలను తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్‌కు చెందిన నేర సమాచారాన్ని సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్లో ఎలాంటివి పెండింగ్లో ఉంచరాదని, సావంకేతికంగా నూతన విషయాలను తెలుసుకొని విధులు నిర్వర్తిం చాలని పేర్కొన్నారు. నూతన సాంకేతిక విషయాల పై శిక్షణ ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన విషయాలను అధికారులకు ఆన్లైన్లో పంపాలని, ముఖ్య విష యాలను, చేపట్టే కార్యక్ర మాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందు పరచాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్ హెచ్ ఓ దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొ న్నారు. అన్ని నేరాలు, యాక్సిడెంట్లు, సీసీటీవీ , ల్యాండ్ మార్క్స్ అన్ని జియో ట్యాగ్ ద్వారా ఎప్పటికప్పుడు క్రైమ్ మ్యాపింగ్‌లో అప్డేట్ అవుతు న్నాయా లేదా అనేది చూడాలని, విధుల నిర్వహణలో ఏర్పడే సందేహాలు, అవలంబించాల్సిన విధానాలను అమలుపై జిల్లా పరిధిలోని ఐటీ కోర్ టీం సహాయం తీసుకుని విధులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్లోని టెక్ టీం ఆపరేటర్లు, స్టేషన్ రైటర్లు, ఐటీ కోర్ టీమ్ తదితరులు పాల్గొన్నారు .